ఆధ్యాత్మిక చింతనతోనే..
మానసిక ప్రశాంతత

చిక్కడపల్లి: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తోందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని సిద్ధంశెట్టి అపార్ట్‌మెంట్ ఆవరణలో ఉన్న బంగారు పోచమ్మ దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అపార్ట్‌మెంట్‌కు చెందిన భక్తులు కొందరూ అమ్మవారి కోసం చేయించిన బంగారు, వెండి అభరణాలు ఎమ్మెల్యే ముఠాగోపాల్ చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మనం ప్రశాంతంగా ఉన్నప్పుడు మన కుటుంబం ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, పార్టీ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రామరావు, కార్యదర్శి మూర్తి, జితేందర్, లక్ష్మి, మణి, పద్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


బంగారు పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే ముఠాగోపాల్

ఓం నమః శివాయ


నల్లకుంట: న్యూనల్లకుంటలోని శ్రీసీతా రామాంజనేయ సరస్వతి ఆలయం (న్యూ రామాలయం) ప్రాంగణంలోని పర్వత వర్ధిని రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ఆదివారం శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కార్తీకమాస మూడో సోమవారం (నేడు) శివుడికి తేనేతో అభిషేకం ఉంటుందని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గోపాలారావు తెలిపారు. మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఏక రుద్రాభిషేకం ఉంటుందని చెప్పారు. తేనే అభిషేకంలో పాల్గొనాలనుకునే భక్తులు ఆలయంలో సంప్రదించాలని కోరారు.

వైభవం.. బోడ్రాయి పునఃప్రతిష్ఠాపన ఉత్సవం


పునఃప్రతిష్ఠించనున్న బొడ్రాయి

అంబర్‌పేట: అంబర్‌పేట మహంకాళి అమ్మవారిని భక్తులు కొంగుబంగారంగా గ్రామ దేవతగా ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. అమ్మవారి సోదరుడిగా ప్రతి ఆలయానికి ఎదురుగా బోడ్రాయి పేరిట పోతా లింగన్న ఉండటం ఆనవాయితీ. అమ్మవారి సోదరుడిగా పోత లింగన్న రక్షణగా ఉంటాడని పురాణాలు చెబుతాయి. ఈ ప్రాంతంలో ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండటంతో బోడ్రాయిని సమీపంలోని మరో ప్రాంతంలో శాస్త్రోక్తంగా పునః ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేటి నుంచి..

18న గోపూజా, గణపతి పూజాతో పాటు అఖండ దీపారాధన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు సాయంత్రం 4గంటల వరకు నిర్వహించనున్నారు. అలాగే 19, 20వ తేదీల్లో ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు దుర్గప్రసాద్ రెడ్డి, పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, గడ్డం లక్ష్మణ్‌గౌడ్, గిరిధర్‌గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు.


బోడ్రాయి పునఃప్రతిష్ఠ చేపట్టిన నిర్వాహకులు

గో సంరక్షణకు కృషి చేయాలి

సుల్తాన్‌బజార్: గో సంరక్షణకు కృషి చేయాలని వివిధ జంతు సంరక్షణ సంస్థల సభ్యులు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరారు. ఈ మేరకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆయనకు ప్రతిష్టాత్మక గోమాత విగ్రహాన్ని, మెమొంటోను అంజేశారు. ఈ సందర్భంగా గో ఫౌండేషన్ చైర్మన్ జస్మత్‌పటేల్, మేనేజింగ్ ట్రస్టీ రిదేష్ జాగిర్దార్, భారతీయ ప్రాణిమిత్ర సంఘం అధ్యక్షులు జస్‌రాజ్ శ్రీమాన్ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు గో సంరక్షణ కోసం వారు చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఇతర జంతు సంరక్షణ సంస్థలను చేపట్టి గోమాత కోసం ప్రతిరోజూ ఒక్క రూపాయి ఆదా చేసేందుకు సంస్థ చురుగ్గా ప్రచారం చేస్తుందన్నారు. అలాగే భవిష్యత్ తరాలకు ఆవును సంరక్షించే విషయాన్ని భావితరాలకు అవగాహన కల్పించేలా కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలలో గోశాలలను సందర్శించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే ముఠాగోపాల్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. డివిజన్‌కు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు రాకేశ్‌కుమార్, శంకర్‌ముదిరాజ్, ప్రభాకర్, సత్యనారాయణ, శ్రీనివాస్‌గుప్తా, మురళీ, శేఖర్, ఎస్టీ ప్రేమ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు

ముషీరాబాద్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు అన్నారు. శనివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని బాకారంలోని ప్రసిద్ధిగాంచిన బ్రహ్మరాంబ మల్లికార్జున స్వామి (మల్లన్న) ఆలయ మేనేజింగ్ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి ఆధ్వర్యంలో రూ.45వేలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిని సీఐ రాంబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక్కో సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమని అన్నారు. అసాంఘిక, నేరాల నియంత్రణకు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. ఆలయాలు, మసీదులు, చర్చీల నిర్వాహకులు సామాజిక బాధ్యతతో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

◆ చిన్నచిన్న ఆలయాల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని మతాల వారితో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ శాంతియుత వాతావరణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మేనేజింగ్ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి, అతిథులను ఘనంగా సన్మానించారు.

◆ అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డీఐ నదీంహుస్సేన్, డీఎస్ఐ చలపతిరెడ్డి, ఎస్సై ప్రసాద్‌రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఊర్మిల అంజిరెడ్డి, నాయకులు బిజ్జి కనకేష్‌కుమార్, మహ్మద్ అలీ, మల్లికార్జున్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వైబీ రాజు, యాదగిరి, అనిల్‌చారి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ డీఐగా సురేష్‌బాబు


కాచిగూడ: నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని కాచిగూడ డీఐ సీహెచ్. సురేష్‌బాబు కోరారు. ఆదివారం కాచిగూడ పోలీస్‌స్టేషన్ డీఐగా బాధ్యతలు స్వీకరించారు.

డిసెంబర్ 15న
'5కె రన్ ఫర్ గోమాత'

కాచిగూడ: గోమాతకు జాతీయ తల్లి హోదా కల్పించాలని శ్రీ దక్షిణేశ్వర్ కేదారనాథ్ టెంపుల్ ట్రస్ట్, మేడ్చల్ సర్వదళ గోరక్షణ మండలి జాతీయ అధ్యక్షుడు జయపాల్ సింగ్ నయాల్ డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గో సంరక్షణను ప్రోత్సహించి, గోమాతకు జాతీయ తల్లి హోదా కల్పించేందుకు ఒక బలమైన ఉద్యమాన్ని నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గోమాతకు జాతీయ తల్లి హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15న ఆదివారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో '5కె రన్ ఫర్ గోమాత' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అభినందనలు

లిబర్టీ: తెలంగాణ సాంస్కృతిక సారధిగా నియమితులైన డాక్టర్ వెన్నల గద్దర్‌కు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ జాతీయ కార్యదర్శి సీ.హెచ్.బాలకృష్ణ అభినందించారు. వెన్నల గద్దర్‌ను నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడంతో ఆదివారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

చికిత్స పొందుతున్న
ఇద్దరి మృతి

సుల్తాన్‌బజార్: ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు మృతి చెందిన ఘటన సుల్తాన్‌బజార్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కాలికబర్‌కు చెందిన రాందాస్ నాయక్వాడే(32) ర్యాపిడో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 15న అర్ధరాత్రి రాందాస్ నాయక్వాడే తన బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. సిరిసిల్ల రాజన్న జిల్లాకు చెందిన చంద్రశేఖర్ (20), యమహా ఆర్15 వాహనంపై అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి రాందాస్ బైక్‌ను ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువురిని వేర్వేరు ఆస్పత్రులకు తరలించగా చికిత్స పొందుతూ రాందాస్, చంద్రశేఖర్ మృతిచెందారు.

కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్ట్ చేసేందుకు కుట్ర

బీఆర్‌ఎస్ యువ నేత ముఠా జైసింహా


ముషీరాబాద్‌లో మాట్లాడుతున్న ముఠా జైసింహా

ముషీరాబాద్: ప్రజా సమస్యల పరిష్కారం, ఇచ్చిన హామీలను నేరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న మాజీ సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లను అరెస్టు చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్‌ఎస్ యువ నేత ముఠా జైసింహ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్‌లోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్‌లతో ప్రజాభిమానం రోజురోజుకు పెరిగిపోతుండటంతో తట్టుకోలేకపోతున్నారని ఆరోపించారు. రాజకీయంగా దెబ్బతీసేందుకు తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపించేందుకు కుట్ర జరుగుతోందన్నారు.

◆ పేదల భూములను లాక్కుని సీఎం రేవంత్ రెడ్డి అల్లుడికి సంబంధించిన ఫార్మాసిటీకి అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న బీఆర్‌ఎస్ నేతలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు బీఆర్‌ఎస్ నేతలు భయపడరని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నేతలు శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి, రాకేష్‌కుమార్, వల్లాల శ్యామ్‌యాదవ్, అరుణ్‌కుమార్, దీన్‌దయాల్‌రెడ్డి, శ్రీధరాచారి, వీరేష్, ఎయిర్‌టెల్ రాజు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

టైలర్ దుకాణం ప్రారంభం...

ముషీరాబాద్‌కు చెందిన మానస నూతనంగా కొత్తగా టైలర్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకుంది. ఈ సందర్భంగా ముఠా జైసింహ ముషీరాబాద్‌లోని దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్, వీరేష్ తదితరులున్నారు.

కళాకారులకు సత్కారం


చిక్కడపల్లి: సాంస్కృతిక సేవా సంస్థ విజయ మాధవి అకాడమీ ఆధ్వర్యంలో కార్తీకమాస నృత్యోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాట్యకళ మయూరి డా. ఆర్.ప్రసన్నరాణి, సినీనటి రాగిణి, ప్రముఖులు అనుప్రసాద్, ఇంద్రసేన, కృష్ణవేణి, విజయమాధవి, కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటి దీపోత్సవం.. కల్యాణోత్సవం


కార్తీకమాసాన్ని పురస్కరించుకుని భక్తి టీవీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం ఆదివారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీలక్ష్మీనారాయణుల కల్యాణ మహోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి గోపాలకృష్ణ మఠం సరస్వతిస్వామి భక్తులకు ఆశీర్వచనం అందజేశారు. బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనం చేశారు – కవాడిగూడ





ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గన్‌ఫౌండ్రీ: ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని టీపీసీసీ కార్యదర్శి మణిలాల్ షా పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు ప్రజల కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఆదివారం మహాదేవ్ ఆలయంలో జరిగిన కార్తీక మాసం అంకుట్ పూజల్లో పాల్గొన్నా ఆయన ప్రసంగించారు. అన్ని పండుగలను ప్రభుత్వమే స్వయంగా చేస్తుందన్నారు. ఈ వేడుకల్లో గోవింద్ అగర్వాల్, కై లాష్ కేడియా, శశి మహారాజ్, సునిత గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలు


జ్యోతిప్రజ్వలన చేసి సత్య సాయిబాబా జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తున్న అతిథులు


భక్తులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్

నల్లకుంట: భగవాన్ శ్రీసత్య సాయిబాబా 99వ జయంతి ఉత్సవాలు ఆదివారం నల్లకుంట శివం మందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరం నలుమూలల నుంచి తరలి వచ్చిన అశేష భక్తులతో నల్లకుంట శివం ప్రాంగణం జనసంద్రమైంది. ఉదయం 5.30 గంటలకు గర సంకీర్తన, పల్లకీసేవ, నిత్యపారాయణం జరిగింది. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాలకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై సత్య సాయిబాబాను దర్శించుకున్నారు. శివం మందిర ప్రాంగణంలో సాయంత్రం జ్యూట్ బ్యాగ్స్, మగ్గం వర్క్స్ ఎగ్జిబిషన్, సేల్స్ ప్రారంభించారు.

◆ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కోమల్ కపూర్ జ్యోతి ప్రజ్వలన చేసి బాబా జయంతి వేడుకలు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా బాలవికాస్ విద్యార్థులు ప్రదర్శించిన 'నమామి గురు చరణం'నాటిక ఆకట్టుకుంది. శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు మల్లేశ్వరావు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో సత్యసాయి ట్రస్టు తెలంగాణ సభ్యులు శేష సాయి, శ్రీ సత్యసాయి విద్యా విహార్ కన్వీనర్ గోపీకృష్ణ, అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక పుస్తకాలు రావాలి

గన్‌ఫౌండ్రీ: యశస్విని సాహితీ సమితి ఆధ్వర్యంలో అష్టావధాని డాక్టర్ బోచ్కర్ ఓంప్రకాష్ రచించిన పలు పుస్తకాల ఆవిష్కరణ సభ ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానంద రావు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ఆధ్యాత్మిక భావాలు కలిగిన పుస్తకాలు రావాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి మాట్లాడుతూ..వివిధ అంశాలను పరిశోధించి వాటిని పుస్తక రూపంలోకి తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. అంతకు ముందు తిరుపతి వేంకట కవుల నానారాజ సందర్శనం సాహిత్యానుశీలనం, శ్రీ యశస్విని, రమణీయ పద్య ప్రకాశం పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రముఖ వేదాల గాయిత్రి దేవి, పద్య కవి చింత రామకృష్ణారావులకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ఓయూ తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య కమలాకర శర్మ, దర్శనం మాసపత్రిక సంపాదకులు వెంకటరమణ శర్మ, ప్రజాపద్యం నిర్వాహకులు అనంతకృష్ణ, యువ భారతి అధ్యక్షులు ఆచార్య ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో
విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

అఫ్జల్‌గంజ్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం అఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా సిండికేట్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ రాధాకుమార్ వ్యవహరించారు.

డివిజన్లలో అత్యధిక సభ్యత్వాలు చేయాలి


పద్మకాలనీ కమ్యూనిటీహాల్ వద్ద సభ్యత్వ నమోదులో సంఘం సభ్యులు

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పద్మకాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అతినగరం సుదేశ్‌కుమార్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అత్యధిక సభ్యత్వాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని దశరథ్, బొడ్డు తిరుపతి, బోనం ఊర్మిల, బోడనిర్మల, ఆంజనేయులు, శేర్‌పల్లి గణేష్, ఎం.రూపేందర్, బొమ్మర్ల సతీష్, నారాయణమూర్తి, బోనం బన్నీ, ఏనుగుల అనిల్, బుజ్జి వెంకటేష్, తుమ్మ శ్రీను, రఘు, లక్ష్మణ్ నేత, బాలు, మార్గం అమర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీహెచ్‌కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

చిక్కడపల్లి: కాలనీలో నెలకొన్న సమస్యలపై రెసిడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ ఎస్‌బీహెచ్‌కాలనీ ప్రతినిధులు ఆదివారం గాంధీనగర్ కార్పొరేటర్ పావనికి వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీలో నూతన వీడీసీసీ రోడ్డు నిర్మించాలని వెలగని స్ట్రీట్ లైట్ల మరమ్మతులు కానీలోని ఎంసీహెచ్ పార్క్ నిర్వహణ లోపంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిందన్నారు. యువకులు, తెలియని వ్యక్తులు రాత్రులు మద్యం సేవించి కాలనీలో ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామి ఆమె హామీ ఇచ్చారు. పార్క్ వద్ద ప్యాట్రోలింగ్ పెట్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, శ్రీకాంత్, ఉమేష్, సురేందర్, సురేష్, సాయి, రవీందర్, మనోహర్, వెంకటేశం పాల్గొన్నారు.


కార్పొరేటర్ పావనికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌బీహెచ్ కాలనీవాసులు

పేదల ఇళ్లు కూల్చితే ఉద్యమిస్తాం

జియాగూడ: సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సింది పోయి వారి ఇళ్లను కూల్చివేస్తామంటే ఉద్యమిస్తామని బీజేపీ కల్వకుర్తి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తల్లోజు ఆచారి అన్నారు. శనివారం రాత్రి జియాగూడ కార్వాన్ మూసీనది పరిసర ప్రాంతాల్లో కార్వాన్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అమర్‌సింగ్, నగర కార్యవర్గ సభ్యులు గంజి రఘునాథ్‌తో కలిసి గుడిసెవాసులతో మాట్లాడారు. కార్వాన్ డివిజన్ అధ్యక్షుడు దొర్నల శ్రీనివాస్, కట్ల అశోక్, జియాగూడ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గోల్కొండ జిల్లా కో కన్వీనర్ శివకుమార్ యాదవ్, బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కోశాధికారి యోగిరాజ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


కార్వాన్ మూసీనది గుడిసెవాసులతో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

మూసీ బాధితులకు అండగా బీజేపీ..


మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

దూద్‌బౌలి: మూసీ బాధితులకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న బాధితులతో ఒక రోజంతా గడిపి పురానాపూల్‌లోని ప్రగతినగర్‌లోని బీజేపీ నాయకుడు కిషన్ లాల్ ఇంట్లో నిద్ర చేశారు. ఆదివారం ఉదయం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా నివసిస్తున్న పేద ప్రజల ఇళ్లను ఇప్పుడు వచ్చి కూలగొడతాం రాత్రికి రాత్రి ఖాళీ చేయాలనడంలో అర్థం ఏంటని ఆయన ప్రశ్నించారు. చార్మినార్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ప్రవీణ్ కుమార్, బీజేపీ నాయకులు ఉమామహేంద్ర, కునాల్‌రావు, మీర్ ఫిరాసత్ అలీ బాక్రి, ప్యారసాని వెంకటేష్, కిషన్ లాల్ పాల్గొన్నారు.

ఇది ప్రజావ్యతిరేక ప్రభుత్వం..

లంగర్‌హౌస్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక ప్రభుత్వం అని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎం.ధర్మారావు అన్నారు. ఆదివారం ఆయన రాందేవ్‌గూడ, లంగర్‌హౌస్ తదితర ప్రాంతాల్లోని మూసీని ఆనుకొని ఉన్న బస్తీల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. బీజేపీ మూసీ ప్రక్షాళన, సుందరీకరణకు పూర్తి వ్యతిరేకం అని స్పష్టం చేశారు. ఒక్క ఇంటిని కూడా కూల్చనివ్వమని ప్రాణాలు అడ్డంగా పెట్టి అయినా సరే కూల్చివేతలను ఆపుతామని ఆయన అన్నారు. ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షుడు చెరుకుల ఉదయ్‌కుమార్, బీజేపీ లంగర్‌హౌస్ డివిజన్ అధ్యక్షులు జి.నాగేందర్‌ప్రకాష్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, భానుప్రకాష్, సి.సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

బస్తీ నిద్ర విజయవంతం..

గోల్కొండ: పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మూసీ ఒడ్డున తాము చేపట్టిన బస్తీ నిద్ర కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. ఆదివారం రాత్రి ఆయన కార్వాన్, మూసీ నది ఒడ్డున వారి ఇళ్లల్లో బస్తీ నిద్ర చేపట్టారు. ఆయన వెంట బీజేపీ నాయకులు దేవర వంశీ, ప్రభు పూజారి తదితరులున్నారు.


బస్తీ నిద్రలో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, నేతలు

ఉచిత వైద్య శిబిరాలను
సద్వినియోగం చేసుకోవాలి


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు అజయ్ మోసూరు, జానకీ

చిక్కడపల్లి: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వస్కులర్ సర్జన్ అండ్ దయాబెటిక్ స్పెషలిస్టట్ డాక్టర్ అజయ్ మోసూరు కోరారు. ఆదివారం డివిజన్‌లోని జవహర్‌నగర్ ఎస్ఆర్టీ క్వార్టర్స్‌లో కేఎం క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాళ్ల వెనుక భాగంలో ఉబ్బిన రక్తనాళాలను (వెరికోస్ వెయిన్స్)ను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వైద్య శిబిరంలో సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. కేఎల్ జానకీ పాల్గొన్నారు.